నమస్తే తెలంగాణ

# వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 30.1°
కనిష్ఠం 15.8°

శనివారం 6, జనవరి 2018 | ntnews.com ntwanparthy.com | పేజీలు : 16



## రైతులపై..
# కపట ప్రేమవద్దు

- అధికారంలో ఉన్నప్పుడు కొనుగోలు కేంద్రాలు పెట్టించారా?
- సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల కండ్లు మండుతున్నాయి
- రైతుల కోసమే రూ.8వేల పెట్టుబడి
- అన్నదాతలకు వరంగా నిరంతర కరెంట్ సరఫరా
- మద్దతుధరలు లేకుంటే రైతుబంధు ఆసరా
- రైతులకు అండగా నిలుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం
- కుటిల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- విలేకరుల సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

16





# కిక్కే.. కిక్కు!

14

- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యాన్ని తాగేశారు..
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- అక్టోబర్‌లోనే అత్యధికంగా..
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాది డిసెంబర్‌తో పోల్చితే రూ.16 కోట్లు అదనంగా..
- ఉమ్మడి జిల్లాలో 164 వైన్స్ షాపులు

మద్యం వ్యాపారం జిల్లాలో జోరందుకుని కాసులు కురిపిస్తున్నది.. ఈ సారి రికార్డు స్థాయిలో విక్రయాలు జరిగాయి.. ఇటీవల ధరలు పెరిగిన నేపథ్యంలో అమ్మకాలపై ప్రభావం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు తారుమారు అయ్యాయి.. గడిచిన మూడు నెలల్లోనే ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా రూ. 314 కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు.. డిసెంబర్ 31వ తేదీ రోజే రూ.5 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.. ఒక్క పాలమూరు జిల్లాలోనే ఈ ఒక్క రోజు రూ.3.4 కోట్ల అమ్మకాలు జరిగాయంటే దీన్ని బట్టి మద్యం ప్రియులు ఎలా తాగేసి జోష్ చేశారో ఇట్టే అర్థం అవుతున్నది.. అయితే కొత్త వైన్ షాపులు ప్రారంభమైన ఈ మూడు నెలల్లో అక్టోబర్ నెలలోనే అమ్మకాలు అధికంగా జరిగాయి.. గతేడాది డిసెంబర్ చివరి వారంతో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి..

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

# నాలుగు ఇళ్లల్లో చోరీ

- జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో దొంగతనం
- 28 తులాల బంగారం, రూ.65వేల నగదు చోరీ

15

# మొదటి స్థానమే టార్గెట్

- పన్నుల వసూళ్లలో మార్చి చివరికల్లా జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతాం..
- అన్ని వసూళ్లలో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్న నాగర్‌కర్నూల్
- వ్యయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన డీపీవో వీరబుచ్చయ్య

06

## ముస్లిం మైనార్టీల అభ్యున్నతిపై..
# సీఎం ప్రత్యేక దృష్టి

- ముస్లింలను ఓటు బ్యాంకుగా వినియోగించుకున్న గత ప్రభుత్వాలు
- తెలంగాణలో వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి
- ఈద్గా అభివృద్ధి పనులకు రూ.38 లక్షలు మంజూరు
- రూ.20 లక్షలతో పెద్ద మసీదు నిర్మాణ పనులు పూర్తి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో రూ.4కోట్లతో అద్భుతమైన షాదీఖాన ఏర్పాటు
- ఈద్గాలో నిరంజన్‌రెడ్డిని సన్మానించిన ఈద్గా కమిటీ సభ్యులు

06



## అభివృద్ధి నిరోధకులు
# కాంగ్రెసోళ్లు

- బంగారు తెలంగాణ సాధనకు పార్టీలకతీతంగా కలిసి రావాలి..
- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్
- సంఘటితమై తుద ముట్టించాలి
- వచ్చే పదేళ్లు రాష్ట్రానికి సీఎం కేసీఆరే..
- బంగారు తెలంగాణకు బాటలు..
- పల్లెల అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం
- సాగు, తాగునీటి కోసం కార్యాచరణ..
- త్వరలో ఇంటింటికీ ప్రత్యేక ఫలాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- భారీగా మోటార్ సైకిళ్ల ర్యాలీ..
- మంత్రి సమక్షంలో గులాబీ గూటికి 1000 మంది టీడీపీ, కాంగ్రెస్ నేతలు

14

# NEET MODEL PAPER





Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

**Continue From Jan 5th**

**53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high**
**(R):** Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

**54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is**
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

**55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?**
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

**56) Find the correct match**

| Column I | Column II |
|---|---|
| a) Phenotype | i) G. Shull |
| b) Heterosis | ii) Johansson |
| c) Heterozygous | iii) Correns |
| d) Incomplete dominance | iv) Bateson |

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

**57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When $F_1$ progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively**
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

**58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?**
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

**59) According to Mendelism, which character is showing dominance ?**
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

**60) Hemophilia is more commonly seen in human males than in human females because**
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

**61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?**
1) Three 2) One 3) Four 4) Two

**62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?**

| Combination | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| Monosomic | 21 | 7 | 21 | 41 |
| Haploid | 28 | 28 | 7 | 21 |
| Nullisomic | 42 | 40 | 42 | 40 |
| Trisomic | 43 | 42 | 43 | 43 |

**63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?**
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

**64) The production of a human protein in bacteria by genetic engineering is possible because**
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

**65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?**
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

**66) Which one of the following statement is true for protein synthesis ( translation) ?**
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

**67) Which one correctly describes homologous structures ?**
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

**68) Potato and sweet potato have edible parts that are**
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

**69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?**
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

**70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?**
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

**71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?**
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

**72) The use of cannabis products( bhang, charas,ganja,marijuana, and hashish)**
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

**73) Cybrid is a result of**
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

**74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?**
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

**75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates**
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

**76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from**
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

**77) DNA fingerprinting refers to**
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

**78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?**
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

**79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?**
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

**80) The capacity to blend with surroundings is called**
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

**81) The increased number & density of species in the region of ecotone is called**
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

**82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as**
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

**83) Sacred groves are especially useful in**
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

**84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively**
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

**85) Which one of the following is not a functional unit of an ecosystem ?**
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

**86) Threats to biodiversity come from**
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

**87) Establishment of national parks and sanctuaries is a strategy for**
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

**88) Greenhouse gases are**
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

**Key**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 53) 1 | 54) 3 | 55) 4 | 56) 1 | 57) 3 | 58) 2 |
| 59) 4 | 60) 2 | 61) 3 | 62) 4 | 63) 4 | 64) 4 |
| 65) 4 | 66) 2 | 67) 1 | 68) 2 | 69) 2 | 70) 3 |
| 71) 4 | 72) 2 | 73) 3 | 74) 4 | 75) 4 | 76) 2 |
| 77) 2 | 78) 3 | 79) 2 | 80) 3 | 81) 1 | 82) 1 |
| 83) 4 | 84) 2 | 85) 3 | 86) 4 | 87) 1 | 88) 1 |

# నిబంధనల మేరకే నిధులు ఖర్చుచేయాలి

- మార్చి 31 వరకే పంచాయతీలకు అవకాశం
- వంద శాతం పన్నుల వసూళ్లకు పాటుపడాలి
- ఇంటింటికి చెత్తడబ్బాలను అందజేయాలి
- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య



మాట్లాడుతున్న డీపీవో వీరబుచ్చయ్య

**ఆత్మకూరు, నమస్తే తెలంగాణ :** 14వ ఆర్థిక సంఘం నిధుల నిబంధనల ప్రకారమే ఖర్చు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైయ్యాయని, వాటిని మార్చి 31 వరకు నిబంధనల మేరకు ఖర్చు చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చొరవ తీసుకొని నిబంధనల ప్రకారం అభివృద్ధిపనులు చేయాలన్నారు. అదేవిధంగా గతేడాది మాదిరి 100 శాతం పన్నుల వసూళ్లకు కార్యదర్శులు కృషిచేయాలన్నారు. జిల్లా మొత్తంలో ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 52 శాతం పన్నుల వసూలు చేసినట్లు, మిగితా 48 శాతం పన్నులు మార్చి 31 వరకు వసూళ్లు చేయాలన్నారు. రూ. 6 కోట్ల 91 లక్షల డిమాండ్ ఉండగా ఇప్పటి వరకు రూ. 3.58కోట్ల పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. పన్నుల వసూల్ల తోనే పంచాయతీ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. పంచాయతీ పాలకవర్గాలు సహకరించి 100 శాతం పన్నుల వసూళ్లకు సహకరించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛభారత్‌లో భాగం గా గ్రామాల్లోని కూడల్లలో చెత్త కుండీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ఇంటింటికీ రెండు చెత్త డబ్బాలను పంపిణీ చేయనున్నట్లు పే ర్కొన్నారు. జనవరి 15 వరకు వీటి పంపిణీని పూర్తిచేసేందుకు ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆకుపచ్చ, నీలిరంగులలో వచ్చే రెండు చెత్త డబ్బాలలో తడిచెత్త, పొడి చెత్తలను వేర్వేగా వేయాలన్నారు. వీటిలోని చెత్తను పంచాయతీ సిబ్బంది ట్రైసైకిళ్ల ద్వార సేకరించి డంపింగ్‌యార్డ్‌లకు తరలిస్తారన్నారు. దీనిద్వారా గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఏర్పడుతుందని పేర్కొన్నారు. త్వరలో ఆత్మకూరులో చెత్తడబ్బాల పంపిణిని నిర్వహిస్తామన్నారు. వంద శాతం స్వచ్ఛభారత్, పన్నుల వసూళ్లకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రయ్య, ఈవోపీఆర్‌డి రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, నమస్తే తెలంగాణ :** సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శుక్రవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన బాధితులు దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. వైద్యం ఖర్చుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర్‌గౌడ్‌కు రూ.25వేలు, గుర్రం శారదకు రూ.42.500లు, రేవల్లి మండలానికి చెందిన భాస్కర్‌రెడ్డికి రూ.30వేలు, బుద్దారం గ్రామానికి చెందిన ఆశన్నకు రూ.21వేల చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన నిరంజన్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి, గట్టుయాదవ్, వాకిటీ శ్రీధర్, అరుణ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## పనులు నాణ్యతగా ఉండాలి

**ఆర్‌అండ్‌ఆర్ స్థలాన్ని పరిశీలించిన జేసీ నిరంజన్‌రావు**

**కొత్తకోట :** ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో మౌలిక వసతులు నాణ్యతగా ఉండాలని జాయింట్ కలెక్టర్ నిరంజన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కానాయపల్లి నిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ స్థలాన్ని ఆయన సందర్శించారు. మౌలిక వసతులపై ఆరాతీశారు. ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో రోడ్లు, డ్రైనేజీ, అంగన్‌వాడీ, పాఠశాల భవనాలు త్వరతగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్వాసితులకు ఇప్పటికే చాలా అలస్యమైందని పనులు త్వరగా పూర్తిచేస్తే నిర్వాసితులకు అప్పగించే యోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇప్పటికే తాగునీరు, విద్యుత్ వైరింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఇప్పుడు ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు పూర్తైతే నిర్వాసితులకు ప్లాట్లు కేటాయించడం జరుగుతుందని అట్టి పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, రావుల సురేందర్‌నాథ్‌రెడ్డి, కొత్తకోట సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వర్‌రావు, వీఆర్వో బందేన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.

# బట్టీ పద్ధతికి స్వస్తి పలకాలి

**సృజనాత్మకవిద్యతోనే మంచి ఫలితాలు**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి : డీఐఈవో సింహయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో సింహయ్య

**పాన్‌గల్ :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాలలో సృజనాత్మకతోనే మంచి ఫలితాలు సాధించవచ్చునని డీఐఈవో సింహయ్య అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులకు ఇంటర్మీడియేట్ తొలిమెట్టు అని, ఈ దశలో విద్యార్థులు నిరంతర కృషి, పట్టుదలతో చదివాలన్నారు. ప్రశ్నలకు జవాబులు బట్టీపట్టి నేర్చుకునే చదువులు కాకుండా పాఠ్యాంశంలో ప్రతి విషయన్ని అర్థం చేసుకొని చదవాలన్నారు. పోటీ పరీక్షలకు రాణించాలంటే ఇష్టంతో చదవాలని సూచించారు. విద్యార్థి దశనుంచే నిర్థిష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకొని లక్ష్య సాధనకోసం అవిశ్రాంతంగా శ్రమించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కలిస్తున్న తరుణంలో విద్యార్థులు అందుకు అనుగుణంగా చదువులో రాణించాలని సూచించారు. గతేడాదిలో సాధించిన ఫలితాలకంటే ఈ ఏడాదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచే పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.



పదవీవిరమణ పొందిన లక్ష్మయ్యను సన్మానిస్తున్న దృశ్యం

### ఉద్యోగికి ఘన సన్మానం

కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన లక్ష్మయ్యను డీఐఈవో సింహయ్య, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ పొందడం సహాజమేనని, పదవీ విరమణ అనంతరం సామాజిక సేవలో పాలు పంచుకోవాలని వారు కోరారు. అనంతరం విద్యార్థులు వార్షికోత్సవ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రకాశ్, అధ్యాపకుల సంఘం జిల్లా నాయకులు మద్దిలేటి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవడమే సర్కారు లక్ష్యం

- కర్షకులు గర్వంగా బతికే రోజులు వచ్చాయి
- రిజర్వాయర్‌గా మారనున్న మొగుళ్ల చెరువు
- ఎంజీకేఎల్‌ఐ నీటితో అలుగు పారిన చెరువు వద్ద పూజలు చేసిన ఎంపీపీ జానకిరాంరెడ్డి



మొగుళ్ల చెరువు వద్ద పూజలు చేస్తున్న ఎంపీపీ

**గోపాల్‌పేట :** రాష్ట్ర ప్రభుత్వంలో రైతులు గర్వంగా బతికే రోజులు వచ్చాయని, రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ జానకి రాంరెడ్డి అన్నారు. మండలంలోని పోల్కెపహాడ్ మొగుళ్ల చెరువు ఎంజీకేఎల్‌ఐ నీటితో నిండి అలుగు పారిన సందర్భంగా ఎంపీపీ రైతులతో కలిసి చెరువు వద్ద కృష్ణాజలాలకు కొబ్బరి కాయ కొట్టి, పూలు చల్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొగుళ్ల చెరువు రిజర్వాయర్‌గా మారనున్నదని, దీంతో వేల ఎకరాలు సాగులోకి రానున్నాయన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అహర్నిశలు కష్టపడి ఎంజీకేఎల్‌ఐ నీటితో చె రువులు, కుంటలు నింపుతున్నారన్నారు. ప్రాజెక్టులు ప్రారంభించి గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి హయాంలో రైతులను వలస బాట పట్టించారన్నారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంట్, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ, వచ్చే వానాకాలం సీజన్ నుంచి రైతులకు పెట్టుబడి కోసం రెండుకార్ల పంట సాగుకు ఎకరాకు రూ.8వేలు ఇవ్వనున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బక్కమ్మ, ఉప సర్పంచ్ మునీంద్ర, టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసరావు, కోటీశ్వర్‌రెడ్డి, శేఖర్ సాగర్, పరమేశ్వర్‌రెడ్డి, ఇంద్రకుమార్, రవి, శ్రీశైలం, నాగరాజు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు
ntnews.com ntwanparthy.com



# పదిలో ప్రతిభ చాటాలి

**ప్రత్యేక తరగతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహించాలి**

**జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు**

**వీపనగండ్ల :** ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో సుశీందర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లారం, తూంకుంట గ్రామాలలోని ఉన్నత పాఠశాలలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి, ప్రత్యేక తరగతుల నిర్వాహనను ఆయన పరిశీలించారు. త్రీఆర్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాద్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో కలిగిన సందేహలను ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో ప్రతిభ గల పాఠశాలలో తూంకుంట పాఠశాలకు కూడ ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. అనంతరం తూంకుంట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా విద్యాధికారి సుశీందర్ రావును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చైతన్య, కేశవులు, సాయిచందర్‌రెడ్డి, శ్రీను, నాన్‌లాల్, ఆనంద్ రెడ్డి, విష్ణు ఉన్నారు.



జిల్లా విద్యాధికారి సుశీందర్ రావును సన్మానిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



శాగాపూర్‌లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పాన్‌గల్ :** మండలంలోని శాగాపూర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు కొల్లాపూర్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలీసెట్‌కు సంబంధించిన మెటీరియల్‌ను రాష్ట్ర ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదోతరగతి విద్యార్థులకు పాలీసెట్ స్టడీ మెటీరియల్‌ను అందించడం జరిగిందన్నారు. కొల్లాపూర్ యూత్ ఆధ్వర్యంలో పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే పేద విద్యార్థులకు స్టడీమెటీయల్, భోజనవసతితోపాటు ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అన్వేష్, మల్లేష్, ఎస్ఎంసీ చైర్మన్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఇద్దరి మృతి



కృష్ణయ్య(ఫైల్)

**శ్రీరంగాపూర్ / చిన్నంబావి :** విద్యుత్‌షాక్‌తో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి చెందారు. శ్రీరంగాపురం మండలానికి చెందిన కృష్ణయ్య, చిన్నంబావి మండాలనికి చెందిన విష్ణు వేర్వేరు చోట్ల విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. చిన్నంబావి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన పసుల కృష్ణయ్య (34) హైదరాబాద్ లోని బంజారహిల్స్ డివిజన్ పరిధిలోని ఎల్లరెడ్డిగూడలో విద్యుత్‌శాఖలో ఎఫ్‌వోసీగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్ర ఎల్లరెడ్డిగూడలో విద్యుత్ స్తంభంపై పని చేస్తున్న సమయంలో షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. అక్కడి నుంచి కృష్ణయ్య మృతదేహాన్ని శుక్రవారం శ్రీరంగాపురానికి తీసుకువచ్చారు. హైదరాబాద్ ఏడీఈ రామకృష్ణరెడ్డి, ఏఈ శ్రీనివాస్, హెచ్-52 యూనియన్ నాయకులు శ్రీరంగాపూర్‌లోని కృష్ణయ్య ఇంటికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

చిన్నంబావి మండలంలోని బెక్కెం(పెద్దబిలుకు) గ్రామానికి చెందిన విష్ణు(31) శుక్రవారం విద్యుత్ మోటార్ వైర్ తగిలి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మిస్తున్న క్రమంలో సెప్టిక్ ట్యాంక్ గుంత తీశారు. అందులో నీరు చేరడంతో ఎలక్ట్రికల్ మోటార్ పెట్టి నీటిని తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గుర్రై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ పరంగా విష్ణు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



విష్ణు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాన్‌గల్ విద్యార్థినులు





రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**పాన్‌గల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్ఎం సరస్వతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాంచంద్రమ్మ తెలిపారు. ఇటీవల వనపర్తిలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-14 విభాగంలో 200 మీటర్ల పరుగుపందెంలో పాఠశాలకు చెందిన విద్యార్థిని మౌనిక ప్రథమ సాథనంలో నిలిచిందన్నారు. అదేవిధంగా లాంగ్‌జంప్ విభాగంలో శ్రీవాణి, స్వాతి, మల్లికలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి





కొత్తపేట గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**పాన్‌గల్ :** రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి హరిత అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమతమ పంటలలో సేకరించుకున్న నాణ్యమైన విత్తనాలు గానీ, ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలను మాత్రమే వాడాలని సూచించారు. గ్రామస్థాయిలో కల్తీలేని విత్తనాలను తయారు చేసుకోవాలని తెలిపారు. రైతులకు యాసంగిలో ఎంటీయు1010 రకం విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేయడం జరిగిందన్నారు. వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ద్వారానే సమగ్రాభివృద్ధి

**- టీమాస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్**

**పాన్‌గల్ :** రాష్ట్రంలో సామాజిక న్యాయం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ జబ్బార్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో నూటికి 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఉన్నారని, అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో, ఉద్యోగాల్లో, పరిశ్రమల్లో, అధికారంలో కూడా వాటా కావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీమాస్ నాయకులు సుబ్బయ్య, వేణుగోపాల్, వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వీపనగండ్ల :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో జంగిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అమరేందర్‌రెడ్డిలు మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేసి పదోన్నతలు కల్పించాలని, జీవో 653, 654, 655లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు రమాకాంత్, శైలజ తపస్ సంఘం నాయకులు ఆనందు గౌడ్, బాల గౌడ్, నాన్‌లాల్, చిన్నయ్య, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

**వీపనగండ్ల :** వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేందుకు పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేయాలని వాల్మీకి సంఘం మండల నామకులు బాబు నాయుడు, గట్టు వెంకటయ్యలు కోరారు. శుక్రవారం గోవర్ధనగిరిలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించి చట్టబద్దత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసి ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గట్టు శేఖర్, కురుమూర్తి, నరసింహ్మా, రాజయ్య, మౌలాలి, ఈశ్వర్, బాల కిష్టి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి..

## గ్రామాభివృద్ధికి సహకరించండి

**వీపనగండ్ల :** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఈవోఆర్డీ బద్రినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వీపనగండ్లలో నేటి నుంచి ఇంటి పన్ను చెల్లించి అధికారులకు సహకరించాలన్నారు. అదేవిదంగా గ్రామాలలో పారిశుద్ధ్యం కాపాడుకోవడానికి ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్డిని వాడుకోవాలని కోరారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హర్షవర్ధన్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**పాన్‌గల్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదన్నారు. రానున్న ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు, సర్పంచ్ నర్సింహ్మా, నాయకులు రాముయాదవ్, తిరుపతయ్య, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్

ntnews.com ntwanparthy.com

## జోరుగా క్రయ విక్రయాలు

**-మార్కెట్‌కు భారీగా వస్తున్న వేరుశనగ, కందులు**



మార్కెట్‌లో బుడ్డలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ

**మదనాపురం :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయని మార్కెట్ చైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ కాయలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్‌యార్డుకు రోజురోజుకు రైతుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. వేరుశనగ క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ. 4,566, కనిష్ఠ ధర రూ.3,109 ఉందని తెలిపారు. కందులు మద్దతు ధర రూ.5,450 ఉన్నదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాజేశ్వరమ్మ, భీంరెడ్డి, సూపర్‌వైజర్ విజయ్‌చందర్ ఉన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

**మదనాపురం :** మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచ్ విజయేందర్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్సీ రాంచందర్‌రావు నిధులు రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించామని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2లక్షల వ్యయంతో మురుగు కాల్వను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు విష్ణువర్దన్‌రెడ్డి, కుర్వబుచ్చన్న, బాలకృష్ణారెడ్డి, కోట్లరాంరెడ్డి, సాయిబాబ, వడ్డెరాజు, సంజీవ్‌కుమార్, రామస్వామి, లింగేష్, డేగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాదాసీలను గుర్తించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, నమస్తే తెలంగాణ :** మాదాసి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వరాదని కోరుతూ శుక్రవారం ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ జేకే మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాసి కురుమల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు తదితరవి క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన మాదాసిలకు మాత్రమే ధ్రువపత్రం జారీ చేయాలన్నారు. కొండకోనల్లో జీవించే మాదాసి కురుమలు మన ప్రాంతంలో లేరని, ఇక్కడి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడం సరికాదని, కుల ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేయాలని వినతిలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చందు, విజయ్‌కుమార్, రవీందర్, చిన్నపాగు శ్రీను, దండు శ్రీను, ఆటో పరమేష్, అంజి, పురేందర్, మొగిళి, ప్రకాశ్, శేఖర్, రామకృష్ణ, రవిప్రకాశ్, రాజు, శివ, అజయ్, అశోక్, చిన్న, మహేష్, కొండన్న ఉన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాల్లో..

# వేగం పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో వీరబుచ్చయ్య

**ఆత్మకూరు, నమస్తే తెలంగాణ:** మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డీపీవో వీరబుచ్చయ్య, స్వచ్ఛభారత్ మిషన్ ప్రేరక్ భరత్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధిహామీ సిబ్బంది, కార్యదర్శులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిర్మాణ పనులో వేగం పెంచాలని కోరారు. ఉపాధి నుంచి స్వచ్ఛభారత్ మిషన్‌లోకి మరుగుదొడ్ల నిర్మాణాలు మారిన క్రమంలో జిల్లాలో కేవలం 20 శాతం నిర్మాణాలు జరిగాయన్నారు. చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలో ఇంకా బహిరంగ మలవిసర్జన జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయాధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి మరుగుదొడ్లలేని వారిని గుర్తించి మరుగుదొడ్డి నిర్మించునేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. మంజూరీలు చేసుకొని వెనువెంటనే నిర్మాణాల పూర్తికి కృషిచేయాలన్నారు. మంజూరీలు లేకుండా నిర్మాణాలు చేపడితే బిల్లులు రావన్నారు. మొదటి దశ పనులు మొదలైన వెంటనే ఫొటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే లబ్ధిదారుడి ఖాతాలో రూ. 6000 జమ అవుతాయన్నారు. తదుపరి నిర్మాణం పూర్తికాగానే మిగతా బిల్లు చెల్లింపు జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి ఈ పథకానికి నిధులు భారీగా వస్తున్నాయన్నారు. గ్రామాలలో ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో ఇంటింటికి తిరిగి చైతన్య కార్యక్రమాలు చేపట్టి జిల్లాను వంద శాతం స్వచ్ఛభారత్ మిషన్‌గా గుర్తింపు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, ఎంపీడీవో నాగేంద్రయ్య, ఈవోపీఆర్‌డీ రఘునాథ్‌రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఏపీవో సుకన్య, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి..

# సహకరించాలి

**ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో చంద్రారెడ్డి, డీపీవో వీరబుచ్చయ్య**



సమావేశానికి హాజరైన స్థానికులు



అమడబాకులలో గ్రామస్తులతో సమావేశమైన ఆర్డీవో

**కొత్తకోట :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణపనులకు ప్రభుత్వ భూమిని కేటాయించిందని ఆర్డీవో చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమడబాకుల పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదివరకే గ్రామస్తుల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకోసం కస్తూర్బా పాఠశాల సమీపంలో స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ స్థలంలో ఇండ్లనిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఇక్కడ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు చేపడితే పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతాయి. అక్కడ కాకుండా సర్వే నెం. 20లో రెండున్నర ఎకరాలు ప్రభుత్వ స్థలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని, ఇందుకు గ్రామస్తుల సహకారం పూర్తిగా ఉంటుందని తీర్మాణం చేసి ఆర్డీవోకు సమర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లిఖార్జున్‌రావు, సర్పంచ్ సుజాతమన్నెం, ఉపసర్పంచ్ పవిత్ర, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్, ఎంపీటీసీ సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు అశోక్, మంజుల, బాలమ్మ, వీఆర్వో బుచ్చన్న, పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామస్తులు శేషిరెడ్డి, నారాయణ, నాగన్న, తిరుపతయ్య, పెద్ద మన్నెం, జె. తిరుపతయ్య, సురేంద్రచారీ, కిష్టారెడ్డి, కొల్లంపల్లి, వెంకటయ్య, గిరేన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత భూములను గుర్తించిన రెవెన్యూ అధికారులు



వక్ఫ్ భూముల్లో జెండాలను పాతుతున్న రెవెన్యూ అధికారులు

**అమరచింత :** మండల కేంద్రంలోని 71 ఎకరాల వక్ఫ్ భూములు అన్యాక్రాంతమైనట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. పట్టణ పరిధిలోని పెద్దచెరువు నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు గల భూములు అన్యాక్రాంతమైనట్లు అధికారులు శుక్రవారం నిర్ధారించారు. సర్వే నెంబర్లు 272, 273, 180, 185, 184, 89, 91, 119, 121, 141, 142లో గల వక్ఫ్ భూముల్లో రెవెన్యూ అధికారులు జెండాలు పాతారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతమైన విషయం బయటికి రాగానే నెలరోజుల కిందట ఆర్డీవో చంద్రారెడ్డి ఈ భూములను పరిశీలించారు. ఈ వక్ఫ్ భూములను గుర్తించి స్వాధీన పరుచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు జెండాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ తిరుపతయ్య, వీఆర్‌వో నాగిరెడ్డి, సర్వేయర్ రవీందర్‌తో పాటు వీఆర్‌ఏలు ఉన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నరేష్‌రెడ్డి



ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు మిఠాయి తినిపిస్తున్న దృశ్యం

**అమరచింత :** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం రాత్రి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు మరెడ్డి నరేష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తు ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన

**అమరచింత :** అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆత్మకూర్ ఫైర్ సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు ఆవగాహన కల్పించారు. ఆయిల్ ప్రమాదాలు జరిగినప్పుడు వాటిపైన నీటిని చల్లరాదని, పెట్రోల్ పంపు దగ్గరఉన్న కార్బన్‌డయాక్సైడ్ వాయువుతో మంటలను అదుపులోకి తేవాలని బంకు సిబ్బందికి చూపించారు. ప్రమాదవశాత్తు బావిలో, నదిలో కాని మునిగి పోయినప్పుడు మనుషులను రక్షించే విధానాన్ని వివరించారు. మంటల్లో మనుషులు చిక్కుకున్నప్పుడు ఎలా కాపాడాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి రాజు, సిబ్బంది బీసన్న, సందీప్‌రెడ్డి, మోహన్, నర్సింహ్మారెడ్డి, శ్రీను, డ్రైవర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

# విద్యార్థుల చదువుపై సమీక్షించాలి

## -ఎస్సీ, బీసీ సంక్షేమ వార్డెన్లతో డీఆర్‌వో సమీక్ష

**వనపర్తి, నమస్తే తెలంగాణ :** విద్యార్థుల చదువుపై అందరూ ప్రధానోపాధ్యాయులతో సమీక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారి , ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారి చంద్రయ్య వసతిగృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లతో సమీక్షించారు. ఆయా హాస్టళ్లలో చేపట్టిన మరమ్మతుల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. అన్ని హాస్టళ్లలో క్రమం తప్ప కుండా వైద్యశిబిరాలు నిర్వహించాలని, విద్యార్థుల హాజరుతో సహ అన్ని రిజిస్టర్లు తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతినెల ఒకటవ తేదీలోపు ఇండెంట్ సమర్పించాలని, ప్రభుత్వ మెనూలో తేడా రాకుండా భోజనం పెట్టాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతిపై

# సీఎం ప్రత్యేక దృష్టి

- ఈద్గా అభివృద్ధి పనులకు రూ.38లక్షలు మంజూరు
- రూ.20లక్షలతో పెద్ద మసీదు నిర్మాణ పనులు పూర్తి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో రూ.4కోట్లతో అద్భుతమైన షాదీఖాన ఏర్పాటుకు కృషి
- ఈద్గాలో నిరంజన్‌రెడ్డిని సన్మానించిన ఈద్గా కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

**వనపర్తి నమస్తే తెలంగాణ :** ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈద్గా నిర్మాణ పనులకు నిరంజన్‌రెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఈద్గా దగ్గర ముస్లిం మత పెద్దలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన నిరంజన్‌రెడ్డిని ఈద్గా పెద్దలు పూలమాలతో శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగానే వినియోగించు కున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని, వారి పిల్లల చదువుల కోసం ప్రత్యేక గురుకులాలను మంజూరు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ ద్వారా వనపర్తిలోని పెద్ద మసీద్ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే పనులు కూడా పూర్తికావడం జరిగిందన్నారు. ముస్లింలు రంజాన్, బక్రీద్ పండుగలకు ఈద్గా దగ్గరికి వేలాది వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందని, ఈద్గా అభివృద్ధి కోసం పలువురు మతపెద్దలు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. వారి కోరిక మేరకు ఈద్గా అభివృద్ధి పనుల కోసం రూ.38లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులకు రూ.12లక్షల95వేలు మంజూరు చేయించానని, మిగతా నిధులు కూడా వెంటనే మంజూరు చేయిస్తానన్నారు. గతంలో వనపర్తిలో ఉన్న షాదీఖాన చాలా చిన్నదిగా ఉండటం వల్ల శుభాకార్యలకు ఇబ్బందిగా మా రిందని.. పెద్ద షాదీఖాన ఏర్పాటు చే యాలని వారు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. స్థల సేకరణ అయిన వెంటనే త్వరలోనే రూ.4కోట్లతో జిల్లా కేంద్రంలో అద్భుతమైన షాదీఖానను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే వనపర్తి జిల్లాలోని ఘనపురం మండలం తిర్మలాయిపల్లి దర్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.18 లక్షలు, పాన్‌గల్ మండల కేంద్రంలో పెద్దమసీద్ పనుల కోసం రూ.17లక్ష లు మంజూరు చేయడం జరిగిందని, వాటి పనులు కూడా పూర్తికావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మైనార్టీల అదనపు అవసరాలను తీర్చేందుకు తాను ముందుంటానన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో ఉదారంగా ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం నిరంజన్‌రెడ్డి ఈద్గా పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ శంకర్‌నాయక్, మార్కెట్ చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి, కౌ న్సిలర్లు గట్టుయాదవ్, వాకిటిశ్రీధర్, ఆవుల రమేష్, ఇందిరమ్మ, పాకనాటికృష్ణ, రమేష్‌నాయక్, రాములుయాదవ్, కోట్ల మధుసూదన్, ముస్లిం మతపెద్దలు సలాం, ఇసూఫ్, మైనార్టీ నాయకులు సర్దార్‌ఖాన్, గులాం ఖాదర్, జీ.ఎస్. గౌస్, అజీజ్‌ఖాన్, అస్లాం, హర్షద్, ఇమ్రాన్, గఫార్, జాహంగీర్, గౌస్‌ఖురేష్, బాలరాజుసాగర్, నారాయణదాస్‌కిట్టు, శ్రీనివాస్ సాగర్ తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామాల్లో మహిళా సంఘాలను పటిష్టం చేయాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- జిల్లాలోని 365 గ్రామ సంఘాల సహాయకులకు రూ.62లక్షల10వేల చెక్కును అందజేసిన నిరంజన్‌రెడ్డి



గ్రామ సంఘాల సహాయకులకు రూ.62లక్షల10వేల గౌరవ వేతనం చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

**వనపర్తి రూరల్ :** మండలంలోని కడుకుంట్ల గ్రామంలో శుక్రవారం తాపీకార్మిక నూతన కమిటీని గౌరవ అధ్యక్ష, కార్యదర్శులు వీసీ శ్రీనివాసులు, భరత్‌సాగర్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా చిలుక భరత్‌సాగర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటస్వామి, కోశాధికారిగా గజ్జల హరినారాయణ, ఉపాధ్యక్షుడిగా చిలుక శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగా మహేష్, సంఘం సలహాసభ్యులుగా మన్నెంగౌడ్, ఆంజనేయులు, బాలస్వామి, బుచ్చన్న, శ్రీనివాసులు, రామస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగబడుతుందన్నారు.

## ప్రతి ఒక్కరూ వివేకానంద అడుగుజాడల్లో నడవాలి
### -ఏబీవీపీ జిల్లా నాయకుడు రమేష్

**ఖిల్లాఘణపురం:** ప్రతి ఒక్కరూ వివేకానంద అడుగుజాడలలో నడవాలని ఏబీ వీపీ జిల్లా నాయకుడు రమేష్ సూచించారు. మండల కేంద్రంలో ఏబీవీపీ యు వజనోత్సవాలు వేడుకలను శుక్రవారం నుంచి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజనో త్సవాలు వే డుకల సందర్భంగా శనివారం రోజు గ్రామాల్లో వివేకానందుని బస్సు యాత్ర, 8న సోమవారం కళాశాల, స్కూల్ స్థాయిలో ఉపన్యాస, వ్యాసరచన పాటల పోటీలు ని ర్వహిస్తామన్నారు. అదేవిధంగా 9న విద్యార్థులకు ఆటల పోటీలు, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ తదితర ఆటల పోటీలను మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. 10 వతేదీన బాదం సరోజిని ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఏబీవీపీ యువజనోత్సవాలు వేడుకల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో మండలశాఖ నాయకులు సురేందర్, జఫర్, వెంకటయ్య, రవి, శివ, నవీన్, శివసాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా రు.

# రంగవల్లి

- ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గులు
- వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు


ముగ్గులు వేస్తున్న మహిళలు

**వనపర్తి సాంస్కృతికం :** జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను అధ్యక్షురాలు పిన్నం వసంత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2009 నుంచి ముగ్గుల పోటీ లను క్రమం తప్పకుండా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 29మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారని అందులో మొదటి విజేతగా శ్రీలక్ష్మి, రెండో విజేతగా అరుణశ్రీ, మూడో విజేతగా రా ధికలను న్యాయ నిర్ణేతలు డాక్టర్ లలితా కృష్ణ కుమార్, లగిశెట్టి శ్రీదేవిలు ప్రకటించారు. విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు గోనూర్ యాదగిరి , యెలిశెట్టి వెంకటేష్ , కలకొండ శ్రీను, కటకం శ్రీధర్ , గోకారం రాజు, మహిళలు యెన్నం కవిత, ఉమాదేవి, స్వప్న , మంజుల, భారతి,కల్పన తదితరులు ఉన్నారు.

**యోగా కేంద్రంలో ..**

పట్టణంలోని నిత్య మహిళా యోగా కేంద్రంలో విప్రో, సంతూర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 60మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఇందిర, ద్వితీయ బహుమతి శిరీష, తృతీయ బహుమతి స్వాతిలకు అందజేశారు. కార్యక్రమంలో విప్రో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ కిషోర్, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, యోగా మాస్టర్ శోభా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న విజేతలు


యోగా కేంద్రంలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

# పశువులకు వచ్చే వ్యాధులపై జాగ్రత్త వహించాలి

**వనపర్తి రూరల్ :** మండలంలోని రాజపేట గ్రామంలో శుక్రవారం జిల్లా పశువైద్యాధికారి వీరనంది గ్రామంలోని పశువులను గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి పశువులకు టీకాలను వేయించాలని సూచించారు. గ్రామంలో దాదాపు 213 పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా టీకాలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు, వెటర్నరీ అధికారులు హరీష్, లలిత, సిబ్బంది రఘు, ఎల్లమ్మ, ఖాజాలు పాల్గొన్నారు.

**పెద్దమందడిలో..**

**పెద్దమందడి :** మండలంలోని చిన్నమందడి గ్రామాలలో శుక్రవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు జూనియర్ పశువైద్యాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పశువులకు గాలికుంటు నివారణ టీ కాలను అందిస్తుందన్నారు. ఈ టీకాలను మూడు నెలల వయస్సు ఉన్న లేగ దూడల నుంచి వేయడం జరుగుతుందన్నారు. ఈ సీజన్‌లో పశువులలో ఎద లక్షణాలను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేసుకో వాల ని, అలాగే సకాలంలో రోగ లక్షణాలను గుర్తించి చికిత్స చేయించుకోవాలని సూ చించారు. చిన్నమందడి గ్రామాలలో 84 తెల్ల పశువులకు, 456 నల్ల పశువులకు మొత్తం 540 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు.


రాజపేట గ్రామంలో పశువులకు టీకాలను వేస్తున్న పశువైద్యాధికారులు

శనివారం జగత్‌పల్లి గ్రామంలో గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శంకరయ్య, అంజలమ్మ, ఇందిరమ్మ, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, రవి, నరసింహ, రైతులు ఉన్నారు.

## పాఠశాల అదనపు గదులకు ఎమ్మెల్యే భూమి పూజ

**గోపాల్‌పేట :** మండలంలోని పొల్కెపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మూడు అదనపు గదుల నిర్మాణానికి రూ.24.90లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా వంటగది నిర్మాణానికి రూ.2. 50లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి గ్రామ మొగుళ్ల చెరువు వద్ద కృష్ణాజలానికి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సభావత్ లక్ష్మి, నాయకులు శంకర్‌రెడ్డి, ఠాగూర్, సురేష్‌గౌడ్, వీరయ్య, బుచ్చయ్య, వెంకటస్వామి, కృష్ణయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.


అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## ఘనంగా దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం
### -అశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**ఖిల్లాఘణపురం :** మండలంలోని సోలీపూర్ గ్రామంలో శుక్రవారం దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సోలీ పూర్‌లోని వృద్ధాశ్రమంలో దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షుడు కలాంపాష మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసినవ్యక్తి అని ఆయన చేస్తున్న పనులను కొనియాడారు. అనంతరం అశ్రమంలో ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపి, సర్దార్‌బేగ్, ఖాదర్‌పాష, బాబు, నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# 'ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు తీసుకోండి'

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు



**వనపర్తి టౌన్ :** వేరుశనగకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు శుక్రవారం మార్కెట్ యార్డు ఎదురుగా ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. మార్కెట్ యార్డులో దళారులు మద్దతు ధర రాకుండా చూస్తున్నారని మండిపడ్డారు. క్వింటాల్‌కు రూ.2,500 నుంచి రూ.4 వేల లోపు ధరలు మాత్రమే ఇస్తున్నారని, వారం రోజులుగా ఇలాగే సాగుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరను కనీసంగా వచ్చేలా చూడాలని రైతులు కోరారు. రైతుబంధు పథకాన్ని అమలు చేయాలని కోరారు. యార్డులో ప్రభుత్వ నిబంధనల మేరకు కాకుండా అధిక మొత్తంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్‌లు రైతులకు మద్దతు ప్రకటించారు. రైతులు పండించిన బుడ్డలకు కనీస మద్దతు ధర అందించాలని కోరారు. ఆర్డీవో చంద్రారెడ్డి, మార్కెటింగ్ ఏడీ సువర్ణ సింగ్‌లు ధర్నా వద్దకు చేరుకుని రైతులను సముదాయించారు. కనీస మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా వినకపోవడంతో పోలీసులు ఎమ్మెల్యే, జబ్బార్‌లను స్టేషన్‌కు తరలించారు. కచ్చితంగా మద్దతు ధర ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో సీఐలు వెంకటేశ్వర్లు, సోంనారాయణ సింగ్, ఎస్ఐలు నాగశేఖర్ రెడ్డి, మశ్చంధర్ రెడ్డి, జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి..
# క్రికెట్ పోటీలు

**గోపాల్‌పేట :** తెలంగాణ అమరవీరుల స్మారకార్థం మండలంలోని బుద్దారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 8వ తేదీ నుంచి 12 వరకు తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రావణ్ కుమార్, శేఖర్, తిరుపతి శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. జట్టు నమోదు చివరి తేదీ ఈనెల7 అని, ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించాలని, విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 9666637930, 9490990995, 9676913148లను సంప్రదించాలని కోరారు.

## MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం




**సుదర్శన్** 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

**వరంగల్ జిల్లా**
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

**ఖమ్మం జిల్లా**
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

**కరీంనగర్ జిల్లా**
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

**నిజామాబాద్ జిల్లా**
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

**మహబూబ్‌నగర్ జిల్లా**
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

**నల్గొండ జిల్లా**
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

**ఆదిలాబాద్ జిల్లా**
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

**మెదక్ జిల్లా**
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

**రంగారెడ్డి జిల్లా**
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల

**రాయచూరు జిల్లా**
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివే - కొప్పల్
అపర్ణ- మాన్వి

## సంక్రాంతి శుభాకాంక్షలతో...
## ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల




**సంధ్య** 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోళి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో



# కిక్కే కిక్కు!

- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యం అమ్మకాలు
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31న రూ.5 కోట్ల అమ్మకాలు
- అక్టోబర్‌లోనే అత్యధికంగా అమ్మకాలు
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాదితో పోల్చితే రూ.16 కోట్లు అదనం..



**నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ :** పండుగైనా.. పబ్బమైనా.. శుభకార్యమైనా.. చావైనా.. కార్యక్రమాలు ఏమైనా ముక్క.. చుక్క.. ఉండాల్సిందే. వేడుకేదైనా.. మందు కిక్కెక్కాల్సిందే. ముక్క దిగాల్సిందే.. ఇలా సందర్భమేమైనా మందు కొనుగోలు చేస్తుండటంతో జిల్లాలో మద్యం కిక్కెక్కింది. మూడు నెలల్లో రూ.314 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత మద్యం మత్తులో చిందేశారు. ఒక్క రోజే రూ.5 కోట్ల మద్యం అమ్మారు. అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు జరగడంతో అమ్మకాలు పెరిగాయి. చలికాలంలో కూడా బీర్ల అమ్మకాలు తగ్గలేదు. గ్రా మీణ ప్రాంతాల్లో ఎక్కువగా మద్యం తాగేశారు. వేడుకేదైనా.. మనోళ్లు మాత్రం మందుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి వ్యవసాయం లాభాల బాటలో ఉండటం కూడా మద్యం అమ్మకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇటీవల ధరలు పెరిగినా కూడా అమ్మకాలు జోరు మాత్రం తగ్గలేదు.

***మద్యానికి భలే గిరాకీ..***

జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో ఈ ఏడాది మొదట్లోనే విక్రయాలు అత్యధికంగా పెరిగాయి. మందుబాబుల కొనుగోళ్లతో ప్రభుత్వాదాయానికి భారీగా ఆదాయం చేకూరింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 164 మద్యం దుకాణాలున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఈ మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. టెండర్ల నిర్వహణ సమయంలో ప్రభుత్వానికి రూ.38 కోట్ల ఆదాయం వచ్చింది. ఆక్టోబర్ 1 నుంచి కొత్తగా టెండర్లు దక్కించుకున్న వారికి దుకాణాలు అప్పగించారు. అప్పటి నుంచి ఈ మూడు నెలల కాలంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం ఎక్కువగా అమ్ముడైంది. ఈ మూడు నెలల వ్యవధిలోనే రూ.314 కోట్ల మద్యం తాగేశారు. డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు జోరుగా సాగా యి. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మేశారు. కేవలం పాలమూరు జిల్లాలోనే ఇయర్ ఎండింగ్ రోజు మద్యం ప్రియులు రూ.3.4 కోట్ల మద్యం తాగేశారు.

***పంటల సాగుతో పెరిగిన అమ్మకాలు..***

ఈసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 164 మద్యం దుకాణాలుండగా.. ఈ మూడు నెలల కాలంలో రూ. 314 కోట్ల మద్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈసారి మద్యం విక్రయాలు పెరిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట, మక్తల్‌తో పాటుగా ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, గద్వాల ప్రాంతాల్లో మద్యం విక్రయాలు ఈసారి అత్యధికంగా సాగా యి. గతంలో మద్యం కొనుగోళ్లు తక్కువగా ఉండే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో ఈసారి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలను మళ్లించడం.. చెరువులను నింపడంతో సాగు గణనీయంగా పెరిగింది. దీంతో వానకాలంలో సాగైన పంటలు దిగుబడి రావడం.. ధాన్యం విక్రయించాక వచ్చిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయని చెప్పొచ్చు.

| నెల | అమ్మిన మద్యం |
|---|---|
| అక్టోబర్ | రూ.112 కోట్లు |
| నవంబర్ | రూ. 98 కోట్లు |
| డిసెంబర్ | రూ.104 కోట్లు |
| డిసెంబర్ 31 | రూ. 5 కోట్లు |

***డిసెంబర్ 31న ఫుల్ జోష్..***

2017 సంవత్సరం ఆఖరులో మందుబాబులు ఫుల్ జోష్ చూపించారు. మద్యం తెగ తాగేశారు. గతంతో పోలిస్తే.. 24 శాతం ఎక్కువగా మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా డిసెంబర్ 31కి ముందు కూడా మద్యాన్ని ఎక్కువ కొనుగోలు చేశారని తేలింది. డిసెంబర్ 31న ఒక్క రోజు ఆబ్కారీ శాఖ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో రూ.5 కోట్ల మద్యం తాగేశారు. అంతకు ముందు రోజుల్లో కూడా భారీగానే కొనుగోలు చేశారు. పోలీసులు ఈసారి భారీ ఆంక్షలు విధించడంతో ముందు నుంచే మద్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. డిసెంబర్ 28న రూ. 5.59 కోట్లు, డిసెంబర్ 29న రూ.7.75 కోట్లు, 30న రూ.5.67 కోట్లు, డిసెంబర్ 31న రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్ చివరి నాలుగు రోజుల్లో రూ.19.28 కోట్ల మద్యం విక్రయాలు జరిగితే ఈ ఏడాది మాత్రం రూ.24.01 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.

***రూ.16 కోట్లు అ'ధనం'***

కాలం కలిసి రావడంతో ప్రజానీకం కూడా పండుగలు, పబ్బాలను ఈసారి భారీగా జరుపుకున్నారు. మద్యం అమ్మకాలు దీన్ని రుజువు చేస్తున్నాయి. గ్రామాల్లో కూడా మద్యం విక్రయాలు ఊహించని రీతిలో సాగాయి. గతేడాది ఆక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో మొత్తం రూ.298 కోట్ల మద్యం అమ్మితే.. ఈ ఏడాది ఈ మూడు నెలల కాలంలో రూ.314 కోట్ల విక్రయాలు జరిగాయి. అంటే గతేడాదితో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది నవంబర్‌లో కొంత మేరకు అమ్మకాలు తగ్గాయి.. ఎందుకంటే కార్తీకమాసం, ఇతర పండుగలు, జాతర్ల సందర్భంగా కొంత తగ్గినట్లు అధికారులు భావిస్తున్నారు.

***మద్యం అమ్మకాలు పెరిగాయి..***

గతంలో కరువు ఉన్న ప్రాంతాల్లోని బీడు పొలాల్లో ఈసారి కృష్ణా జలాలు పారాయి. దీంతో పంటలు దిగుబడి బాగా పెరిగింది. వానకాలం పంట చేతికి రావడం.. ధాన్యం విక్రయించిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు ఈ ఏడాది మొదట్నుంచే పెరిగాయి. ప్రభు త్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ కూ డా అమ్మకాలు పెరిగేందుకు సహకరించింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో పంటలు ఎక్కువ సాగు కావడంతో ఈ ప్రాంతాల్లో మద్యం కూడా ఎక్కువగా అమ్ముడైంది.

***- జయసేనారెడ్డి, ఉమ్మడి జిల్లాల డీసీ, మహబూబ్‌నగర్***

# అభివృద్ధి నిరోధకులు.. కాంగ్రెసోళ్లు

**జడ్చర్ల, నమస్తే తెలంగాణ/మిడ్జిల్ :** సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తూ అడ్డుకోవాలని చూస్తున్నదని వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉమ్మడి మిడ్జిల్ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణ ప్రాంత అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి నిరోధకులుగా కాంగ్రెసోళ్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను కాంగ్రెస్ నేతలు ఎదురించలేక నిమ్మకుండిపోయారని ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగ రంగాలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. దీన్ని గుర్తించే సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్‌ను రాష్ట్రంలోనే కనిపించకుండా తుద ముట్టించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘటితమై ముందుకు సాగాలని, తమిళనాడు తరహాలోనే కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలపై కోర్టుల్లో కేసులు వేస్తూ, అభివృద్ధికి అడ్డుగోడగా మారిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు పల్లెలకు వస్తే తన్ని తరమాలని సూచించారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి లక్ష్మారెడ్డి

***వచ్చే పదేళ్లు కూడా కేసీఆరే సీఎం..***

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కారణంగా వచ్చే పదేళ్లు సీఎం కేసీఆర్ అధికారంలో ఉండడం ఖాయమని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుత్ సరఫరా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలతో పాటు ఊరూరా సీసీరోడ్ల నిర్మాణాలు, పల్లెపల్లెకు బీటీ రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. వెనుకబడిన పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరిగిందని, దీని ద్వారానే మిడ్జిల్, కల్వకుర్తి మండలాల్లోని చెరువులు, కుంటలను నింపడం జరిగిందన్నారు.

***ఆకట్టుకున్న సాయిచంద్ బృందం..***

మిడ్జిల్ సభలో ఏర్పాటు చేసిన సాయిచంద్ కళాబృందం పాటలు సబికులను విశేషంగా ఆకట్టుకుంది. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలను పాటల రూపంలో వినిపించగా, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి పాడిన పాటలతో పాటు ఆడిన ఆటలు సైతం కార్యకర్తలను ఉత్తేజితులను చేసింది.



అభివాదం చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

అంతకు ముందు మండలంలోని రాణిపేట గ్రామం నుంచి మిడ్జిల్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మంత్రి లక్ష్మారెడ్డి మండల నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. సమావేశానికి మిడ్జిల్, ఊర్కొండ మండలాల నుంచి సుమారు 10 వేల పైచిలుకు కార్యకర్తలు వచ్చారు. ఇందులో భాగంగానే అనేక మంది టీడీపీ, కాంగ్రెస్‌లకు చెందిన కార్యకర్తలు, నాయకులు లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యకమంలో టీఆర్‌ఎస్ పార్టీ సహాయ కార్యదర్శి వాల్యానాయక్, జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్ తదితరులున్నారు.

# నాలుగు ఇళ్లల్లో చోరీ

## -28తులాల బంగారం..రూ.65 వేలు ఎత్తుకెళ్లిన దొంగలు

వనపర్తి క్రైం : జిల్లా కేంద్రం దొంగలకు అడ్డాగా మారింది. గత వారం రో జుల కిందటే పట్టణ సమీపంలోని లక్ష్మీనరసింహకాలనీలో దొంగలు మూడు ఇళ్లల్లో 8తులాల బంగారం, రూ.5వేలు నగదు చోరీ జరిగిన విషయం తెలిసిందే. మళ్లీ శుక్రవారం తెల్లవారు జామున పట్టణంలోని రాంనగర్‌కాలనీలో తాళాలు వేసిన నాలుగు ఇళ్లలో 28తులాల బంగారు, రూ.65వేల నగదును దోచుకెళ్లారు. పోలీసుల వివరాల మేరకు రాంనగర్‌లో నివాసం ఉంటూ శ్రీరంగాపూర్‌లో విధుల నిర్వహిస్తున్న కాని స్టేబుల్ చెన్నయ్య పనినిమిత్తం నిన్న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లా డు. తాళం వేసిన ఇంటిని గమనించిన దొంగలు తెల్లవారు జామున బీరువా లో ఉన్న 13తులాల బంగారు, రూ. 65వేల నగదును ఎత్తుకెళ్లారు. తెల్లవారు జామున చుట్టు పక్కల వారు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు వెళ్లి పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా బ్రహ్మంగారి వీధిలో నివాసముంటున్న బంగారు తయారీ వ్యాపారి ప్రవీణ్ నిన్న సాయంత్రం పని నిమిత్తం ఇంటికి తాళం వేసి పక్క ఊరికి వెళ్లా డు. ఇంటి తాళం, బీరువాను పగులగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బం గారును ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పక్కనే మరో రెండు ఇళ్లల్లో తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న చిన్న చిన్న సొమ్ములను ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు.చోరీ జరిగిన ఇళ్లను సీఐ వెంకటేశ్వర్లు క్లూస్ టీంతో పరిశీలించారు. జరిగిన సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



కానిస్టేబుల్ ఇంట్లో ఉన్న బీరువాలోని వస్తువులు చల్లాచదురుగా పడిన దృశ్యం

# మైనార్టీ కమిషన్ చైర్మన్ నియామకం పై హర్షం

వనపర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా ఎండీ.ఖమరుద్దీన్ నియామకం పట్ల తెలంగాణ ఆల్‌మెవా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ.షఫిక్ హమ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు శిక్షణను పునరుద్ధరించాలి

గోపాల్‌పేట : ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు శిక్షణను పునరుద్ధరించా లని గ్రామీణ వైద్య, ఆరోగ్య సేవకుల సంఘం మండల అధ్యక్షుడు నరేం దర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు. శిక్షణ తర్వాత ఆర్‌ఎంపీ, పీఎంపీ గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. అదే విధంగా 428 జీవోను అమలు చేయాలని పేర్కొన్నారు. చాలా కాలంగా గ్రామాలలో తమ వైద్య సేవలు అందిస్తున్నామని తమ సేవలు గుర్తించి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని కోరారు.

# టీఆర్టీకి 50శాతం నిబంధనను తొలగించాలి

వనపర్తి విద్యావిభాగం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీ కోసం ఇంటర్, డిగ్రీ కోర్సులలో 50మార్కులు ఉండాలన్న నిబంధ నను తొలగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మో హన్‌కుమార్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. టెట్ పాస్ అయిన విద్యార్థులకు ఇంటర్, డిగ్రీలలో 50శాతం మార్కులు ఉండాలన్న నిబంధనతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ రాసే అభ్యర్థులు తీవ్ర గందరగోళ పరిస్థితులలో వేలాది మంది విద్యార్థులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్, డిగ్రీ నిబంధనను తొలగించి నిరు ద్యోగులకు అవకాశం కలిపించాలని ఆయన కోరారు.

# వనపర్తిని స్వచ్ఛపర్తిగా తీర్చిదిద్దాలి

## - రాష్ట్రంలో వనపర్తిని ముందు వరుసలో నిలబెట్టాలి




మాట్లాడుతున్న కమిషనర్ వెంకటయ్య

వనపర్తి, నమస్తే తెలంగాణ : వనపర్తిలో పారిశుద్ధ్యాన్ని పారద్రోలి..స్వచ్ఛవనపర్తిగా తీర్చిదిద్దాలని మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ వెంక టయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి చెత్తసే కరణ చేయాలని, తడిచెత్తను పొడిచెత్తగా మార్చాలన్నారు. పట్టణంలో ఉ న్న షాపుల ముందు చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా యజమా నులకు అవగాహన కల్పించాలన్నారు. వనపర్తిలో పారిశుద్ధ్య లోపం తలె త్తకుండా కార్మికులు చూడాలన్నారు. వనపర్తిని శుభ్రంగా ఉంచి రాష్ట్రంలో నే ముందు వరుసలో నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనే జర్ నరేష్‌రెడ్డి, ఏఈ గోపాల్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

## -కేసు నమోదు

పెద్దమందడి : మండలంలోని చిన్నమందడి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను పట్టుకున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గ్రామస్తులు సమాచారం మేర కు వీఆర్‌వోలు శరవంద, శ్రీశైలంలు ఆటోను స్వాధీ నం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. మదనాపురం గ్రామానికి చెం దిన వెంకటయ్య అనే వ్యక్తి మండలంలోని చిన్నమందడి, దొడగుంటపల్లి, పామిరెడ్డిపల్లి, విరాయిపల్లి తదితర గ్రామాలల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చేందిన ఓ రేషన్ బి య్యం వ్యాపారికి ఆటోలో తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని స్థానికంగా ఉన్న రేషన్ దుకాణంలో ఉంచి ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు.



రేషన్ బియ్యంతో పట్టు బడిన ఆటో

## ఎంవీ యాక్ట్ నిరసిస్తూ..

# ఆర్టీసీ డిపో ముందు కార్మికుల గేటు ధర్నా

వనపర్తి క్రైం : రాజసభలో ఎంవీఐ యాక్ట్ బిల్లును ప్రవేశపెట్టాలని నిరసిస్తూ ఆర్టీసీ కార్మికులు బస్సు డిపో ముందు అన్ని కార్మిక సంఘాల గేటు ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంయూ, ఈయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు మాట్లాడుతూ యాక్ట్ అమలులోకి వస్తే ఆర్టీసీ సంస్థకు మోయలేని భారం అవుతుందన్నారు. ఆర్డినరికి రూ.50వేలు, ఎక్స్‌ప్రెస్‌కు కనీసం రూ.75వేలు, డీలక్స్‌కు రూ.లక్ష చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. చిన్నపాటి ప్రమాదం జరిగిన డ్రైవర్ లైసెన్స్ కేసుతో పాటు రద్దు అవుతుందన్నారు. రోడ్డు టాక్సీలు అన్ని కేంద్రం పరిధి లోకి పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు విశ్వనాథం, వహీద్, చలపతిరెడ్డి, వి.వి.మూర్తి, కృష్ణ, జే.వి.స్వామి, కురుమయ్య, తిరుపతయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మోసపూరిత వైఖరి వీడి పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలి

వనపర్తి నమస్తే తెలంగాణ : ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం మో సపూరిత వైఖరి వీడి పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని ఎంఎస్‌ఎఫ్ నాయ కులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యా లయాన్ని ముట్టడించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ బిల్లు పెట్టకుండా ఎందుకు జాప్యం చేస్తున్నా రో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి కార్తీక్, నాయకులు రాహుల్, శ్రీశైలం, సుధాకర్, పవన్, సహదే వుడు, విజయ్, సంజయ్, అంజి తదితరులు ఉన్నారు.

# చెత్తను సేకరించే రిక్షా పంపిణీ

పెద్దమందడి : మండలంలోని పామిరెడ్డిపల్లి తండాలో శుక్రవారం మాజీ ఎంపీపీ మన్నెంరెడ్డి చెత్త సేకరణ రిక్షాను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఉండే చెత్తను బయట పడవేయకుండా చెత్త సేకరించే రిక్షాలో వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ నాయక్ తండావాసులు తదితరులు ఉన్నారు.



పామిరెడ్డిపల్లి తండాలో రిక్షాను పంపిణీ చేసిన దృశ్యం

# రాజీవ్ గృహకల్ప రుణాలను మాఫీ చేయాలి

## -బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారిప్రభాకర్ రెడ్డి

వనపర్తి వైద్యం : రాజీవ్ గృహకల్ప రుణాలను మాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారిప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న వారిని కలిసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ గృహాలు కోసం పేదలకు ఇచ్చిన రుణాలను రద్దు చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం జరిగిందని కాని రుణాలు రద్దు కాలేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ, నారాయణ, రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ నాయకులు పరుశురాం, ప్రవీణ్, రఘు, బాబురావు తదితరులు ఉన్నారు.

# నిరంజన్‌రెడ్డికి, చిన్నారెడ్డికి అధికారుల శుభాకాంక్షలు




నిరంజన్‌రెడ్డి, చిన్నారెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జిల్లా అధికారులు

వనపర్తి, నమస్తే తెలంగాణ : జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తాటిప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డిలకు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మధుకర్, ఉపాధ్యక్షులు డీపీవో వీరబుచ్చయ్య, అధికారులు రాజేందర్‌గౌడ్, శ్రీనివాసులు, నా గేషాద్రిసూరి, చంద్రయ్య, గణేష్ ఉన్నారు.

# రైతులపై కపట ప్రేమవద్దు..

- విలేకరుల సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి :** అధికారంలో ఉన్ననాడు రైతులను పట్టించుకోకుండా, నేడు అధికారంలో లేనప్పుడు అన్నదాతలపై కపటప్రేమలు చూయిస్తున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గడిచిన 60 ఏళ్లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఏనాడైనా ఒక్క వేరుశనగ కొనుగోలు కేంద్రమైనా పెట్టించారా అంటూ ప్రశ్నించారు. వేరుశనగకు మద్దతు ధర ఇవ్వాలని వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డుపై రైతులతో కలసి ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆందోళన చేయడంపై శుక్రవారం సాయంత్రం నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో విలేకరులలో మాట్లాడారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రైతులను పట్టించుకోకుండా నేడు కపటప్రేమలు చూయిస్తున్నారన్నారు. పలు దఫాలుగా ఎమ్మెల్యేగాను, మంత్రిగాను పని చేసిన అనుభవంతో తెలంగాణలో ఎందుకు వేరుశనగ కొనుగోలు కేంద్రం పెట్టించలేదన్నారు. రైతులు పండించే వివిధ రకాల ధాన్యాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించడం జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, లేనప్పుడు మరోమాట మాట్లాడి రైతులను గందరగోళానికి గురిచేయడం సబబుకాదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను చూసి ప్రతిపక్షాల కండ్లు మండుతున్నాయన్నారు. ఇప్పటికే రైతుల కష్టాలను గట్టెక్కించేందుకు ఈ మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక బృహత్తర కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి రైతులకు మేలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతుల కోసం వచ్చే సీజన్ నుంచి పెట్టుబడుల పథకాన్ని అమలు చేయబోతున్నట్లు చెప్పారు. ఇప్పటికే నిరంతరాయంగా త్రీఫేస్ విద్యుత్‌ను సరఫరా చేస్తూ రైతుల కష్టాలను టీఆర్ఎస్ ప్రభుత్వం కడతేర్చిందనన్నారు. రైతులు పండించిన ధాన్యాలను రైతు సమన్వయ సమితుల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుని అన్నదాతల పాపం మూటగట్టుకున్నదన్నారు. ప్రతిపక్షాలు కోర్టుకు వెళ్లి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయన్నారు. 20 ఏళ్లకు పైబడిన వంగడాల వల్ల నేడు పంటల ఉత్పత్తిలో కొంత నాణ్యత లోపించడం, దిగుబడులు తక్కువ రావడంలాంటి సమ్యలున్నాయని, వీటికి శాశ్వత పరిష్కారాలను కనుగొనే పనుల్లోనే ప్రభుత్వం ఉందని చెప్పారు. నాణ్యమైన వంగడాలు, దిగుబడులు పెంచేందుకు ఇప్పటికే పలు అధ్యయనాలు కొనసాగుతున్నాయన్నారు. గడిచిన రెండేళ్లలో మద్దతు ధరలకు మించి ఇక్కడ వేరుశనగ విక్రయాలు జరిగిన విషయాలను గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లోనూ రైతులు ఏ మాత్రం నష్టపోకుండా ఉండేందుకు రైతుబంధు పథకం సిద్ధంగా ఉందని చెప్పారు. 75 శాతం వరకు రైతుల ధాన్యానికి డబ్బులు చెల్లించి, మద్దతు ధర వచ్చే వరకు నిలువ ఉంచుకునే వెసులుబాటు ఉందని చెప్పారు. అవసరాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించే చర్యలను రైతులు, ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. వచ్చే రోజుల్లో వనపర్తి మార్కెట్ యార్డులో అఫ్లాటాక్సిన్ కేంద్రం ఏర్పాటు కాబోతుందన్నారు. దీనిపై కలెక్టర్ శ్వేతా మహంతి ఇప్పటికే ఇక్రిశాట్ శాస్త్రవేత్తలతో సమీక్షలు నిర్వహించారన్నారు. అలాగే వేరుశనగ పరిశోధన కేంద్రం కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా మున్ముందు వేరుశనగ రైతాంగానికి భారీ నజరానాలు అందించే విధంగా ఉంటుందన్నారు. రోగ నిరోధక శక్తి తట్టుకునే వేరుశనగ వంగడాలు వస్తాయని, దిగుబడులు పెరగడంలాంటివి త్వరలోనే చూడబోతామని చెప్పారు. వీటన్నింటి ద్వారా వేరుశనగ రైతులకు ఉపయోగపడే చర్యలను ప్రభుత్వం ఎప్పుడో ప్రారంభించిందని గుర్తు చేశారు. ఆదర్శరైతుల పేరుతో గతంలో రాజకీయాలు చేసిన సంగతులను రైతులు మరిచి పోలేదన్నారు. తెలంగాణ వనరులను దోచుకున్న వారికి రథచక్రాలుగా నిలిచిన వారంతా నేడు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం దురదృష్టమన్నారు. ఉన్నత చదువులు చదివిన వారు ఉన్నతంగా ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని చమత్కరించారు. రైతులకు ఎలాంటి బెంగ అవసరం లేదని, రైతుబంధు ద్వారా భరోసా పొందవచ్చని సూచించారు. సమావేశంలో వనపర్తి, పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్లు రవి కుమార్, బుచ్చా రెడ్డి, ఎంపీపీ శంకర్ నాయక్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు యాదవ్, నాయకులు శ్రీధర్, లోకనాథ్ రెడ్డి, రాములు యాదవ్, డాక్టర్ మధుసూదన్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

## యువకులు.. క్రీడల్లో రాణించాలి

**వనపర్తి, నమస్తే తెలంగాణ/గోపాల్‌పేట :** గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గోపాల్‌పేట మండలంలోని తాడిపర్తి యువకులకు క్రికెట్ కిట్టును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు మరుగునపడకుండా కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువత క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని సూచించారు. అలాగే వనపర్తి నియోజకవర్గంలో ఆయా గ్రామాల యువకులకు నిరంజన్‌రెడ్డి కిట్లు అందజేశారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన సుభాష్‌చంద్రబోస్ యూత్‌కు రెండు కిట్లు పంపిణీ చేశారు. యువకులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని నిరంజన్‌రెడ్డి ఆకాక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీధర్, వెంకట్‌రావు, కురుమూర్తి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, వనపర్తి సోషల్ మీడియా ఇన్‌చార్జి రవి, మనోహర్, మల్లేష్, అబ్దుల్, జిలాల్, రియాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.